# ఘనంగా వసంత పంచమి వేడుకలు

భువనగిరి : పట్టణంలోని అండాల్ నగర్‌లో శ్రీ సంతాన నాగేంద్ర స్వామి శ్రీ త్రిశక్తి మహా గాయత్రి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఆలయంలో ఘనంగా వసంతి పంచమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నిజాభిషేకం, కలశస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం శ్రీ గాయత్రి చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు చందుపట్ల వెంకటేశ్వరావు, డాక్టర్ రాధాకృష్ణమూర్తి, శ్యాంసుందర్‌రావు, భాస్కర్‌రావు, సంతోష్‌కుమార్, జయలక్ష్మీ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణవేణి హైస్కూల్‌లో..**

పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. వసంత పంచమి ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం డిజిటల్ క్లాస్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రఘువెంకట అఖిల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీషిర్డీ సాయిబాబా మందిరం, పట్టణంలోని శ్రీగౌతమ్ ఉన్నత పాఠశాలలో వసంత పంచమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. సరస్వతి విగ్రహం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకం, కుంకుమార్చన భక్తులు జరిపించారు. ఇక శ్రీగౌతమి పాఠశాలలో విద్యార్థులకు అక్షర అభ్యాసం చేయించారు. ఆయా కార్యక్రమాల్లో సాయిబాబా ఆలయ ప్రధానార్చకులు రాఘవాచార్యులు, పాఠశాల కరస్పాండెంట్ మిర్యాల దుర్గా ప్రసాద్, భక్తులు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి : త్రిశక్తి మహా గాయత్రి ఆలయంలో హోమం నిర్వహిస్తున్న ట్రస్ట్ సభ్యులు

**రామన్నపేట :** మండలకేంద్రంలోని వివేకానంద హైస్కూల్, కృష్ణవేణి హైస్కూల్‌లో బుధవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సరస్వతీదేవి చిత్రపటం వద్ద పూజలు నిర్వహించి చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్లు తిరుగుల మల్లికార్జున్, గంగుల నరేందర్‌రెడ్డి ఉపాధ్యాయులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్‌లో బుధవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు చేశారు. తల్లిదండ్రుల సమక్షంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల, సమన్వయకర్తలు శివరాణి, శ్రీవాణి, మంజుల, జ్యోతి, కొండమ్మ, లోవకుమారి, స్వరూప, భార్గవి, స్వప్న, సునీత, శ్రీదేవి పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట: షిర్డీ సాయిబాబా ఆలయంలో సరస్వతి అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

**భూదాన్‌పోచంపల్లి :** పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో బుధవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం తల్లిదండ్రులకు పదో తరగతి విద్యార్థులు పాదపూజ చేసి ఆశీర్వచనాలు తీసుకున్నారు. గత సంవత్సరం ఎస్సెస్సీలో టాపర్‌గా నిలిచిన వర్షిణికి కలెక్టర్ అందజేసిన మెమెంటో, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వంగూరి పాండు, ప్రిన్సిపల్ విశ్వనాథం, అకడమిక్ మేనేజర్ వంగూరి స్వాతి, ఉపాధ్యాయులు భాను, పాష, బద్రి, నవీన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా శాంతినికేతన్, ఉషోదయ స్కూల్‌లో నిర్వహించిన వసంత పంచమి వేడుకలలో ప్రిన్సిపల్స్ తిరుమల్‌రెడ్డి, నోముల బస్వారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : చిన్నారులతో అక్షరాభ్యాసం చేయిస్తున్న ఉపాధ్యాయులు



భువనగిరి : కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో డిజిటల్ క్లాస్‌ను ప్రారంభిస్తున్న ఉపాధ్యాయురాలు



రామన్నపేట : వివేకానంద హైస్కూల్‌లో అక్షరాభ్యాసం చేయిస్తున్న ఉపాధ్యాయులు

## క్లుప్తంగా

### యాదగిరిగుట్ట ఏసీపీగా రమేష్



బాధ్యతలు స్వీకరిస్తున్న ఏసీపీ రమేష్

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట ఏసీపీగా పి.రమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఏసీపీ శివరాంరెడ్డి నల్లగొండకు బదిలీ అయ్యారు. దీంతో సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో డీఎస్పీగా పనిచేస్తున్న పి.రమేష్ యాదగిరిగుట్ట ఏసీపీగా వచ్చారు. పట్టణ సీఐ రమేష్, రూరల్ సీ ఐ వేణుగోపాల్, ఎస్సై ఉదయ్ కిరణ్‌లు నూ తన ఏసీపీ రమేష్‌ను, బదిలీపై వె ళ్తున్న శివరాంరెడ్డిని శాలువాలతో సన్మానించారు.

### భువనగిరి ఏసీపీగా రవి కృష్ణారెడ్డి

**భువనగిరిక్రైం :** భువనగిరి ఏసీపీగా రవికృష్ణారెడ్డిని నియమిస్తూ బుధవారం బఉత్తర్వులు జారీ అయ్యాయి. రవికృష్ణారెడ్డి డీజీపీ కార్యాలయంలో డీఎస్పీ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఇక్కడికి రానున్నారు. ఇక్కడ ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న సాయిరెడ్డి వెంకట్‌రెడ్డి డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయనున్నారు.

### అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

**భువనగిరిటౌన్ :** అక్రమ అరెస్టులు అప్రజాస్వామికమని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ ఉప్పల జహంగీర్ అన్నారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ అరెస్టును నిరసిస్తూ బుధవారం పట్టణంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రవివర్ధన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**చౌటుప్పల్ :** మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి గ్రామంలో బీఎల్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే టోర్నమెంట్‌లతో మట్టిలో మాణిక్యాలను వెలికి తీయవచ్చన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు, క్రీడాకారులు, వివిధ పార్టీల నాయకులు, పాల్గొన్నారు.

### ఆర్డీఓకు వినతి

**చౌటుప్పల్ :** ఆర్ఆర్ఆర్‌లో భూమి పోతుందన్న బాధతో ఈ నెల 6న మృతి చెందిన రైతు మామిడి నర్సిరెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ బుధవారం రైతు సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ వెల్మ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బూరుగు కృష్ణారెడ్డి, పాష, రాఘవరెడ్డి, శ్రీశైలం, శేఖర్, రైతు కుటుంబసభ్యులు, పాల్గొన్నారు.


### స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

**బొమ్మలరామారం :** స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ర్యాకల శ్రీశైలం అన్నారు. బుధవారం రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలని మద్దతు ధరల గ్యారంటీ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, నరేష్, బాలకృష్ణ, పున్నమ్మ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### జాతర ప్రారంభం



ధ్వజారోహణ పూజలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు

**సంస్థాన్ నారాయణపురం:** మండల కేంద్రంలో శ్రీ మార్కండేశ్వర జాతర బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయంలో ధ్వజారోహణ పూజలు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత



మొబైల్‌ను అప్పగిస్తున్న ఎస్ఐ రాఘవేంద్ర

**సంస్థాన్ నారాయణపురం:** మండలంలోని జనగాం గ్రామానికి చెందిన పెంటయ్య తన ఫోన్ ఎక్కడో పడిపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను గుర్తించి బుధవారం ఎస్ఐ రాఘవేంద్ర బాధితుడికి ఫోన్ అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా వారి ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా ఫిర్యాదు చేయాలన్నారు.

# బీజేపీ గెలుపునకు కృషి చేయాలి

**భువనగిరి :** పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా పాశం భాస్కర్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మూడో సారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి, పార్లమెంటరీ ప్రభారీ పాపారావు,మాజీ ఎంపీ బూర నర్సయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యాంసుందర్‌రావు,పోతంశెట్టి రవీందర్, దాసరి మల్లేశం, పడమటి జగన్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్, సాంబయ్య, మొగులయ్య, పడాల శ్రీనివాస్, మాయ దశరథ, కృష్ణ, చందా మహేందర్, రాచకొండ కృష్ణ, బలరాం, ఉమాశంకర్‌రావు, భాస్కర్ పాల్గొన్నారు.



బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిస్తున్న పాశం భాస్కర్

# అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

**చౌటుప్పల్ :** ఉద్యోగులు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తేనే తగిన గుర్తింపు లభిస్తుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న సోలిపురం భాస్కర్‌రెడ్డిని బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, ఎండీ బాబాషరీఫ్, బండమీది మల్లేష్, ఆలె నాగరాజు, సుల్తాన్ రాజు, ఉబ్బు వెంకటయ్య, మొగుదాల రమేష్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, తాడూరి పరమేష్, కాంశెట్టి భాస్కర్ పాల్గొన్నారు.

**చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్‌గా వెంకటేశ్వరనాయక్**

**చౌటుప్పల్ :** చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్‌గా వెంకటేశ్వరనాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు కమిషనర్‌గా పని చేసిన సోలిపురం భాస్కర్‌రెడ్డి నూతన కమిషనర్‌కు బాధ్యతలు అప్పగించారు. ఉద్యోగులు, సిబ్బంది నూతన కమిషనర్‌ను సన్మానించారు.



భాస్కర్‌రెడ్డిని సన్మానిస్తున్న చైర్మన్, కౌన్సిలర్లు, సిబ్బంది

## సంక్షేమ పథకాలను వివరిస్తాం

**చిట్యాల:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత పదేళ్లలో చేపట్టిన సంక్షేమ పథకాలను, విజయాలను ప్రజలకు వివరిస్తామని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తెలిపారు. చిట్యాలలో బుధవారం నిర్వహించిన నకిరేకల్ శాసనసభ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులతో కూడిన ఐదు బృందాలతో విజయ సంకల్ప యాత్రలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీ నుంచి విజయసంకల్ప యాత్రలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నకిరేకల్ నియోజకవర్గ ప్రభారి రవినాయక్, నియోజకవర్గ కన్వీనర్ మైల నర్సింహ, జిల్లా ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, జిల్లా అధికార ప్రతినిధి చికిలంమెట్ల అశోక్, మాస శ్రీనివాస్, గోలి ప్రభాకర్, మండల అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహగౌడ్, శ్రీను, ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఆలయ బ్రహ్మోత్సవాలు



యజ్ఞంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు

**భూదాన్‌పోచంపల్లి :** పట్టణ కేంద్రంలో శ్రీమార్కండేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శివపంచాయతన యజ్ఞాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం సీతారామచంద్రస్వామి పూజ, హనుమాన్ అభిషేకం, సహస్ర దీపారాధన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు బడుగు చండీకేశ్వర్, ఉపాధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, కార్యదర్శి రుద్ర బాలరాజు, కోశాధికారి రాజారమేశ్, ధర్మకర్తలు భారత బాలరత్నం, మంగళపల్లి రమేష్, పాలాది యాదగిరి, సీత కృష్ణ, బోనగిరి యాదగిరి, భోగ సిద్ధిరాములు, గోలి యాదగిరి, గుండు బాల్‌నర్సింహ, కర్నాటి భార్గవి, ఎలగందుల రాజ్యలక్ష్మి, సీత వరమ్మ, పట్నం పారిజాత పాల్గొన్నారు.

# వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

**రాజాపేట :** మండలంలోని రేణికుంట గ్రామ పరిధిలో నూతనంగా నిర్మించిన సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రారంభ ఉత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. బుధవారం మండలంలోని రేణికుంట, రాజాపేట గ్రామాల్లో శ్రీ వేంకటేశ్వర స్వామి విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి మంగళహారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో నిర్వాహకులు సూదిరెడ్డి నాగిరెడ్డి, ఎల్లారెడ్డి, సమ్మెట శ్రీనివాసరావు, పూర భద్రినాథ్, రాఘవేంద్ర రావు, భక్తులు రావుల సుధాకర్ గౌడ్, గుర్రాల నరేష్, బాలకృష్ణారెడ్డి, సత్యనారాయణ, సురేష్, ఎంపీటీసీ దాచపల్లి రాజు, బూర్గు శేఖర్‌రెడ్డి, శ్రీశైలం, కర్ణాకర్‌రెడ్డి, ఆలయ పూజారి మనోహర్‌రాజ్ పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



వేంకటేశ్వర స్వామి విగ్రహాన్ని ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

# ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



శ్రేష్ఠరామం కవిత సంపుటి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆచార్య మానస చెన్నప్ప

**తుర్కపల్లి:** ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని సమాజంలో శాంతిస్థాపన జరుగుతుందని ఆచార్య మానస చెన్నప్ప అన్నారు. బుధవారం మండల పరిధిలోని ముల్కలపల్లి గ్రామంలో శ్రీసత్యప్రకాశనంద ఆశ్రమంలో శ్రీ సత్య ప్రకాశనంద గిరి స్వామి 20వ పుణ్యారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వమే శ్రేష్ఠరామం పుస్తకాన్ని డాక్టర్ చెన్నకిష్టయ్య, విమల దంపతులకు అంకితమిచ్చారు. కార్యక్రమంలో సహజ కవి మెరుగు వెంకటదాసు, సుర్య ప్రకాశనంద స్వామి, దూలపాల అరుణ, డాక్టర్ అక్కిరాజు సుందరరామకృష్ణ, పెసరు లింగారెడ్డి, రామిరెడ్డి, చంద్రం, డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ, వేదనంద స్వామి, నిత్యానంద స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలి

**చౌటుప్పల్ :** ఈ నెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ.ఇమ్రాన్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో సమ్మెకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె శేఖర్‌రెడ్డి, పిల్లి శంకర్, శోభన్ బాబు, మోహన్‌రెడ్డి, శంకరయ్య, రామలింగయ్య, రెహమాన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

**కరపత్రం ఆవిష్కరణ**

ఈ నెల 16న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్ అన్నారు. పట్టణ కేంద్రంలో బుధవారం బంద్‌కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న రైతు, కార్మిక చట్టాలను అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారి అయిలయ్య, జగదీశ్, మహేష్,పాష, సైదులు, నర్సింహ, దాసు తదితరులు పాల్గొన్నారు.

**వలిగొండ :** ఈనెల 16న జరుగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సమ్మె వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాదారపు మల్లేశం, సింగారపు వెంకటేశం, సల్ల ఐలయ్య, కృష్ణ,బాతరాజు శ్రీనివాస్, బోయ యాదయ్య,కంచి అంజయ్య, లలిత, ఎల్లంకి స్వామి, పోలేపాక రాములు, పల్లెర్ల శ్రీశైలం, పోలేపాక శ్రీరాములు, పరిగే లక్ష్మమ్మ, భానుసుధ తదితరులు పాల్గొన్నారు.

**మోత్కూరు :** ఈ నెల 16న చేపట్టనున్న దేశ వ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, కొంపల్లి ముత్తమ్మ, ఎన్నం వెంకట్‌రెడ్డి, కొంపల్లి గంగయ్య పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టనున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని తాఫీ సంఘం ఆవరణలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గోడళ్ల నాగభూషణ్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సామల శోభన్‌బాబు, తాఫీ మేస్త్రీసంఘం అధ్యక్షుడు చెరుకు నర్సింహ, కార్యదర్శి బాలయ్య, చేరాల నర్సింహ, మిర్యాల కృష్ణమూర్తి, వడ్డేపల్లి యాదగిరి, దుబ్బాక శంకరయ్య, మల్లేశ్, సురేశ్, బాలయ్య, పోచయ్య, మైసయ్య, దానయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

**గుండాల :** దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం మండలంలోని అనంతారం గ్రామంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గోరటి రాములు, రైతు సంఘం జిల్లా నాయకులు ఆదిసాయిలు, ఎర్ర సీమోన్, అంజయ్య, వెంకటరాములు, నరసింహ, చంద్రయ్య పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట రూరల్:** ఈ నెల 16న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు సంబంధించి వాల్ పోస్టర్ ను బుధవారం మండలంలోని కాచారం గ్రామంలో అఖిల భారత రైతు కూలీ సంఘం, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎమ్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బర్మబాబు, ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి బాబు, రాములు, నరసింహులు, మహంకాళి, ఎల్లయ్య, మహేందర్, యాదగిరి నరేందర్ పాల్గొన్నారు.

**రామన్నపేట :** ఈ నెల 16న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు సంబంధించిన నోటీసులను సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ఎంపీఓ అంజిరెడ్డికి అందజేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగె సోములు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బందెల భిక్షం, మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము, బొడ్డు రమేష్, భీంపాక ప్రవీన్, గోగు మహేష్, నకిరేకంటి కృష్ణ, గోర్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



వలిగొండ : సమ్మె వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న కార్మికులు, నాయకులు



భూదాన్‌పోచంపల్లి : పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు



గుండాల : పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు



రామన్నపేట : ఎంపీఓ అంజిరెడ్డికి సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మికులు



యాదగిరిగుట్టరూరల్ : పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏఐకేఎమ్ఎస్, ఐఎఫ్‌టీయూ నాయకులు

# ఎంపీడీఓల బాధ్యతల స్వీకరణ

**భువనగిరి రూరల్ :** భువనగిరి మండల నూతన ఎంపీడీఓగా సీహెచ్ శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌ను ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, ఎంపీఓ అనురాధ పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో పీఆర్ఏఈ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ పాల్గొన్నారు.

**ఆలేరురూరల్ :** ఆలేరు ఎంపీడీఓగా సత్యాంజనేయ ప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎంపీడీఓను ఎంపీఓ సలీం, కార్యదర్శులు సన్మానించారు.

**యాదగిరిగుట్ట రూరల్:** యాదగిరిగుట్ట ఎంపీడీఓగా నవీన్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీపీ చీర శ్రీశైలం, ఎంపీఓ చంద్రశేఖర్, కార్యదర్శులు ఎంపీడీఓను సన్మానించారు.

**తుర్కపల్లి:** మండల ఎంపీడీఓగా ఝాన్సీలక్ష్మీబాయి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, సుదర్శన్ ఉన్నారు.

**ఆత్మకూరు (ఎస్) :** మండల ఎంపీడీఓగా మహ్మద్ హసీం బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఎంపీడీఓగా పనిచేసిన మన్సూర్ నాయక్ ఇటీవల సంగారెడ్డి జిల్లాకు బదిలీపై వెళ్లారు. కార్యక్రమంలో ఎంపీఓ సంజీవ, సిబ్బంది దయాకర్‌రెడ్డి, ప్రసాద్, స్వామి, అనీఫ్ ఉన్నారు.

**వలిగొండ :** వలిగొండ మండల నూతన ఎంపీడీఓగా జితేందర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు.



భువనగిరిరూరల్ : ఎంపీడీఓ శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీపీ నరాల నిర్మల

**సంస్థాన్ నారాయణపురం:** సంస్థాన్ నారాయణపురం ఎంపీడీఓగా కె. ప్రమోద్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీఓగా పనిచేసిన రాములు జనగాం జిల్లాకు బదిలీపై వెళ్లారు.

**రాజాపేట :** రాజాపేట ఎంపీడీఓగా నాగవేణి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వికారాబాద్ ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు.

**రామన్నపేట :** రామన్నపేట ఎంపీడీఓగా బి.యాకుబ్‌నాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ జిల్లా నుంచి ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడి విధులు నిర్వహించిన జి. జలేందర్‌రెడ్డి జనగామ జిల్లాకు బదిలీ అయ్యారు.

**మోటకొండూర్:** మోటకొండూర్ మండల ఎంపీడీఓగా ఇందిర బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీఓగా విధులు నిర్వహించిన వీరస్వామి మహబూబాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. నూతన ఎంపీడీఓను ఎంపీఓ ఆకుల కిషన్, పంచాయతీ సెక్రటరీలు శ్రీనివాస్, సాయి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, వంగాల మల్లేష్ గౌడ్ సన్మానించారు.

**అడ్డగూడూరు :** అడ్డగూడూరు మండల ఎంపీడీఓగా శంకరయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎంపీడీఓ చంద్రమౌళి నల్లగొండ జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఎంపీడీఓను పలువురు సన్మానించారు.

**గుండాల :** గుండాల మండల ఎంపీడీఓగా దేవిక బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీఓ జనగామకు బదిలీ అయ్యారు.

**బొమ్మలరామారం :** బొమ్మలరామారం ఎంపీడీఓగా రాజు త్రివిక్రమ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీఓగా విధులు నిర్వహించిన భానోతు సరిత రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలానికి బదిలీపై వెళ్లారు.

**భూదాన్‌పోచంపల్లి :** మండల ఎంపీడీఓగా రాపర్తి భాస్కర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన ఎంపీడీఓ బాలశంకర్ రంగారెడ్డి జిల్లా మంచాలకు బదిలీ అయ్యారు. అదేవిధంగా తహల్దార్‌గా బి. శ్రీకాంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈయన రంగారెడ్డి జిల్లా నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటి వరకు పనిచేసిన తహసీల్దార్ వీరాబాయి రంగారెడ్డి జిల్లాకు బదిలీపై వెళ్లారు. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్‌గా కె. వీరారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. కమిషనర్ వీరారెడ్డిని మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్ చైర్మన్ లింగస్వామి, కౌన్సిలర్లు కర్నాటి రవీందర్, మధు, మల్లారెడ్డి సన్మానించారు.

# పలువురికి ఆర్థికసాయం అందజేత

**ఆత్మకూరు(ఎం):** మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన యాట ప్రవీన్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధిత కుటుంబానికి కేహెచ్ఆర్ ఫౌండేషన్ ప్రకటించిన రూ. 20వేల ఆర్థికసాయాన్ని బుధవారం మాజీ సర్పంచ్ నాయిని నర్సింహరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సామ నరేందర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మేడి లక్ష్మి, చంద్రకళ, మంజుల, మధుసూదన్‌రెడ్డి, నాగయ్య పాల్గొన్నారు.

**మోత్కూరు :** మున్సిపల్ కేంద్రానికి చెందిన డ్రైవర్ మూల నరేందర్‌రెడ్డి తండ్రి మూల కిష్టయ్య మృతి చెందారు. పట్టణంలోని లారీ, డీసీఎం ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు బుధవారం కిష్టయ్య మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అసోసియేషన్ తరపున రూ.15 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు మహమ్మద్ మునీరుద్దిన్, ఉపాధ్యక్షుడు తండా శ్రీశైలం, మహమ్మద్ ఖయ్యూం, సహాయ కార్యదర్శి హన్మకొండ శ్రీనివాస్‌చారి, మహ్మద్ సలీంపాషా, అల్లం ప్రదీప్‌కుమార్, మహ్మద్ అలీమోద్దిన్, మహ్మద్ గౌస్ పాల్గొన్నారు.



మోత్కూరు : నివాళులర్పిస్తున్న డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు



ఆత్మకూరు(ఎం) : ఆర్థికసాయం అందజేస్తున్న మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి

**వలిగొండ :** మండలంలోని మొగిలిపాకకు చెందిన పబ్బు అయిలయ్య ప్రమాదవశాత్తు సోమవారం రాత్రి మృతిచెందాడు. డైమండ్ యూత్ సభ్యులు మృతుడి కుటుంబానికి రూ. 35 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేష్, నిఖిల్, బాలకృష్ణ, మత్స్యగిరి, ఉపేందర్, రవీందర్, నరేష్, మహేష్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన నోముల లింగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం బాధిత కుటుంబానికి జాంబవ మహాసేన కమిటీ ఆధ్వర్యంలో రూ. 13వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నోముల యాదగిరి, ప్రవీన్, శంకరయ్య, సుదర్శన్, వంశీ చిప్పలపల్లి రవి, లింగయ్య, నర్సింహ, లక్ష్మయ్య, ప్రతాప్, శంకరయ్య, కృష్ణ, రాములు మురళి పాల్గొన్నారు.